స్వర్ణాంధ్ర విజన్ 2047

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను సోమవారం కలెక్టర్ ఓ. ఆనంద్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ప్రణాళికలు రూపొందించడానికి స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో స్వర్ణాంధ్ర 20 47 విజన్ కార్యక్రమం పై ఈనెల 25వ తేదీన అన్ని పంచాయతీ లలో గ్రామసభలు నిర్వహించాలని ఆయన చెప్పారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్వో లవన్న, సిపిఓ రాజు, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ఉద్యోగుల బది'లీలలు'..!

○అనుకున్నది ఒక్కటి..అయ్యిందొక్కటి

○బదిలీల ప్రక్రియ దాదాపు పూర్తి

○26 వరకు సర్దుబాట్లు



రాష్ట్ర పభుత్వం నిర్వహించిన బదిలీల ప్రక్రియ దాదాపు పూర్తి చేశారు.. జిల్లా వ్యాపితంగా వివిధ శాఖల్లోని ఉద్యోగుల బదిలీల ఆర్డర్లు ఇచ్చారు..26 వరకు ప్రభుత్వం 100 రోజుల కార్యక్రమం జరుగుతుండడంతో అప్పటి వరకు జాయిన్ నిలుపుదల చేసినట్లు తెలిసింది. జిల్లాలో ఎంఎల్ఎలు సుమారు ఆరువేల సిఫార్సుల లేఖలు ఇచ్చారు. ఇందులో 90 శాతం బదిలీలు పూర్తి చేసినట్లు తెలిసింది. అక్కడక్కడా నిబంధనలు పాటించినట్లు సమాచారం. ఐదేళ్ల కాల పరిమితి అమలు చేస్తూ, అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్ పేరుతో జీరో కాలపమితి అమలు చేశారు. ప్రభుత్వం తమకు అనుకూలమైన వ్యక్తులకు పోస్టింగ్ ఇవ్వడానికి ఇలా చేశారనే విమర్శలున్నాయి.. సొంత జిల్లా, మండల, గ్రామంలో పోస్టింగ్ ఇవ్వకుండా నిబంధనలు పాటించినట్లు తెలిసింది.. జిల్లా ఉన్నతాధికారులు అనేక మంది మంత్రులు ఇచ్చిన హామీలు అమలు జరగలేదు. రాష్ట్ర స్థాయిలో అధికారపార్టీ నేతలు, ఐఎఎస్‌లు, సామాజిక వర్గం, తమకు అనుకూలమైన వ్యక్తులకే ప్రాధాన్యత ఇచ్చారనే ప్రచారం ఉంది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి కాగానే తమకు అనుకూలమైన ఉద్యోగులు, సిబ్బందిని నియమిం చుకోడానికి ప్రాధాన్యత ఇచ్చింది. గత నెల 30 వతేదీలోపు రాష్ట్ర వ్యాపితంగా బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం జిఒ ఇచ్చింది. అటు తరువాత ఈ నెల 15కు పొడిగించి, విజయవాడ వరదల నేపథ్యంలో ఈనెల 22 వరకు కొనసాగింది. జిల్లా వ్యాపితంగా బదిలీల ప్రక్రియ ఆదివారం ముగిశాయి. నియోజకవర్గ స్థాయిలో ఎంఎల్ఎలు సిఫార్సులు చేశారు. జిల్లా స్థాయిలో మంత్రులు, ఆపార్టీ సీనియర్ నేతలు ఆమోదంతో సిఫార్సులు చేశారు. జిల్లాలో ఎనిమిది నియోజకవ ర్గాల్లో సుమారు ఆరు వేల సిఫార్సు లేఖలు అధికారులకు అందాయి. కలెక్టర్ ఆనంద్ సిఫార్సు లేఖలు వచ్చినా నిబంధనలు పాటించాలని సూచించడంతో పదిశాతం వరకు బదిలీలు నిలిచినట్లు తెలిసింది. ఒకే మండలం, గ్రామ పరిధిలో ఏ ఒక్కరికీ బదిలీ జరగలేదని తెలిసింది. ఇదే విషయాన్ని ఆయా ఎంఎల్ఎలకు అధికారులు తెలిపారు. దాదాపు అన్ని శాఖల్లో ఒక ప్రవాసనంగా బదిలీల ప్రక్రియ జరిగింది. అధికారపార్టీకి అనుకూలమైన వ్యక్తులు సిఫార్సులు లేఖలు తీసుకున్నారు. ఎంఎల్ఎలు ఇచ్చిన దాదాపు 90 శాతం లేఖలకు అధికారులు ఆమోదముద్ర వేశారు. ఒకవేళ చేయకపోయినా నేరుగా ఎంఎల్ఎలు పోన్‌లుచేసి అధికారులను బెదిరించినట్లు తెలిసింది. కొన్ని సందర్భాల్లో మంత్రులు, ఎంఎల్ఎలు ఒకే వ్యక్తికి లేఖలు ఇచ్చారు. దీనిని ఫైనల్ చేయలేక అధికారులు నానా అవస్థలు పడినట్లు తెలిసింది. ఎవరికి ఎక్కువ పరపతి ఉంటే వారే చివరికి బదిలీ పొందారు. సాధారణంగా ఐదేళ్ళు నిండిన ప్రతి ఒక్క ఉద్యోగికీ బదిలీ తప్పని సరి. ఒక్క సంవత్సరం ఉన్న వారిని, కొద్ది రోజల క్రితం వచ్చిన వారినీ బదిలీ చేశారు. రాజకీయ పలుకుబడి ఉన్న ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో బదిలీలు పొందారు. ఎలాంటి రాజకీయ పరిచయాలు లేని వ్యక్తులు మాత్రం ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడకు వెళ్లారు....ఆదివారానికి దాదాపు బదిలీలు పూర్తి చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం 100 కార్యక్రమం జరుగుతుండడంతో 26వ తేదీ వరకు సమయం ఇచ్చినట్లు తెలిసింది.

అనుకున్నది ఒక్కటి..అయ్యిందొక్కటి..!

జిల్లా ఉన్నతాధికారులు బదిలీల విషయంలో అనుకున్నది ఒక్కటి. అయ్యింది ఒక్కటిగా మారింది.. దాదాపు అన్ని శాఖల్లోని ఉన్నతాదికారులను బదిలీ చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా మంత్రులను కలిసి తమ పోస్టింగ్ విషయంలో సిఫార్సు లేఖలు తీసుకున్నారు. మంత్రుల నుంచి హామీ పొందారు.. ఇక్కడ మంత్రులు సిఫార్సులు చేసినా రాష్ట్రంలో ఎక్కువ చెల్లుబాటు కాలేదు. టిడిపి రాష్ట్ర కేంద్రం, ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చర్చించి బదిలీలు చేశారనే తెలుస్తోంది. ఇక్కడ సామాజిక న్యాయం, గత ప్రభుత్వంలో టిడిపికి వ్యతిరేకంగా పనిచేసిన వారు ప్రస్తుతం తమకు అనుకూలంగా పనిచేసేవారు ఇలా జాబితాలు తయారుచేసినట్లు తెలిసింది. మంత్రి నాకే హామీ ఇచ్చారని, ఇక్కడే మరో శాఖలో ఉంటానని భావించిన అధికారులను పక్క జిల్లాకు బదిలీలు చేశారు. ఇంకొందరిని దూరంగా వేశారు. తమకు ఇక్కడ వద్దు అనుకున్న అదికారులకు పోస్టింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మంత్రులు సైతం తాము లేఖలు ఇచ్చినా రాష్ట్ర స్థాయిలో పార్టీ పెద్దలు నిర్ణయం తీసుకోవడంతో మౌనంగా ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర స్థాయి బదిలీల్లో కేవలం 50 శాతం మాత్రమే మంత్రులు సిఫార్సులు పనిచేశాయని తెలిసింది. 26 నుంచి జిల్లా వ్యాపితంగా అధికారులు కొత్త పోస్టింగ్‌ల్లో విధులకు హాజరుకానున్నారు.

సమీక్షిస్తున్న ఐజి

లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో జిల్లాకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర స్థాయిలో ఇటీవల నిర్వహించిన లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో జిల్లాకు ప్రథమ స్థానం దక్కిందని గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. సమీక్షలు ఎస్‌పి జి.కృష్ణకాంత్ అధ్యక్షత వహించారు. పోలీసు అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, అడిషనల్ యస్.పి. శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసరెడ్డి, సబ్ డివిజన్ ఉన్నారు.

విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యార్థి సమస్యల పరిష్కారం కోరుతూ సామూహిక రాయభార కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విఆర్‌సి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయినా విద్యా రంగ సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గుచేట న్నారు. జి.ఓ నెంబర్ 77 రద్దు చేయలేద న్నారు. డిగ్రీ విద్యార్థులకు ఎప్పటికీ విద్యా వసతి దీవెనకు సంబంధించిన బకాయిలు రూ. 3480 కోట్ల పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. డిగ్రీలో మేజర్ ,మైనర్ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. పెరిగిన చార్జీలకు అనుగుణంగా హాస్టల్ మిస్ చార్జీలను రూ.3వేలకు పెంచాలని అలాగే శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి వసతి గహాలను మరమ్మత్తులు చేపించాలని,సొంత భవనాలు ఏర్పాటుకు కషి చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. డిగ్రీ కళాశాలలు విద్యార్థుల యొక్క సెమిస్టర్ ఫీజు కట్టించుకోకుండా కాలేజీ ఫీజు మొత్తం చెల్లిస్తేనే సెమిస్టర్ ఫీజు కట్టించుకుంటామని విద్యార్థుల్ని ఒత్తిడి చేసే కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డి.చరణ్, జిల్లా కమిటీ సభ్యులు సుమన్, ఇందుకూరుపేట మండల కార్యదర్శి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు జీవన్, విష్ణు, పవన్,శివ,యశ్వంత్,విక్రం, బాలాజీ,ఉమేష్ ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చంద్రబాబు డైవర్షన్ రాజకీయం చేస్తున్నారు..

వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వంద రోజుల పాలనలో ఏం చేశారో ప్రజలకు చెప్పలేక, తిరుమల ప్రసాదాన్ని రాజకీయ అస్త్రంగా మార్చుకున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిజాన్ని నిగ్గు తేల్చాలని కోరారన్నారు. ప్రసాదం విషయంలో వాస్తవం లేదని, రాజకీయ కుట్రతోనే చంద్రబాబునాయుడు విమర్శలు చేస్తున్నారన్నారు. ఒక వేళ తప్పుచేసి ఉంటే సిబిఐ ఎంక్వైరీ చేయాలని, అలా కాకుండా దుర్మాగమైన ఆలోచనతోనే సిట్ వేశారన్నారు. నెయ్యి విషయంలో అధికారులు, సిఎం మాట్లాడేదానికి పొంతన లేకుండా ఉందన్నారు. అందుకు సంబందించి తమ వద్ద పూర్తి ఆధారాలున్నాయన్నారు. 2014-19 వరకు తిరుమలలో ఏం జరిగింది. 2019 -24 ఏం జరిగిందో అంతా వివరాలు ఇస్తామన్నారు. టిటిడి నిబంధనల మేరకు నెయ్యి కొనుగోలు జరిగిందన్నారు. జూన్ మొదటి వారంలో ప్రారంభమైం దని, జులై కనిపెట్టామని చెబుతున్నారని, అంతా టిడిపి ప్రభుత్వం ఉన్న సమయంలో జరిగిందన్నారు. టిడిపి క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ ఉందని, అందులో ఏం రిపోర్టు వచ్చిందో చెప్పాలన్నారు. కల్తీ జరిగిందా లేదా టిటిడి ల్యాబ్‌లోనే తెలిసి పోతుందన్నారు. చంద్రబాబు అసలు ల్యాబ్‌లు లేవని చెబుతున్నారన్నారు. చంద్రబాబు దురుద్దేశంతోనే విమర్శలు చేస్తున్నారు. 14 సంవత్సరాల కాలంలో ఏం నెయ్యి,,ఎంత నెయ్యి వాడారో చెప్పాలన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చంద్ర బాబు వ్యవహరిస్తున్నారన్నారు. కేజి ఆవు నెయ్యి రూ.320 ఎలా వస్తుందని ప్రశ్నించిన చంద్రబాబు నాయుడు తన 14 సంవత్సరాల పాలనలో కేజీ రూ.273కి ఎలా కొనుగోలు చేశారో చెప్పాలన్నారు. తిరుమల ప్రసాదంలో జంతువుల అవశేషాలు న్నాయని, దానిని భక్తులు తీసుకున్నారని, నిరూపించగలవా అన్నారు. చంద్రబాబునాయుడు వంద రోజుల్లో ఏం చేయలేక ప్రజల్లో ఇలాంటి అబూత కల్పనలు సృష్టిస్తున్నారన్నారని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతోన్న వైసిపి అధ్యక్షులు కాకాణి

వరద బాధితులకు

లారీ ఓనర్స్ అసోసియేషన్ విరాళం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పట్టణంలోని ది స్కందపురి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం రూ. 1,01,116లను ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు విరాళంగా అందజేసి ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. లారీ యజమానుల ఆహ్వానం మేరకు సోమవారం అసోసియేషన్ కార్యాలయానికి వెళ్లిన ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు ఆత్మీయ స్వాగతం లభించింది. ఎంఎల్‌ఎను ఘనంగా సత్కరించిన అనంతరం విరాళాన్ని ఆయనకు అందజేశారు. విరాళాలు అందజేసిన అసోసియేషన్ ప్రతినిధులను ఎంఎల్‌ఎ అభినందించారు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుండవరపు పెదశేషయ్య, ప్రెసిడెంట్ కంచర్ల మాధవరావు, సెక్రటరీ మందలపు గోపి ఉన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సోమవారం సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ మీటింగ్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాధికారిణి డాక్టర్ ఎం ప్రియం వద అధ్యక్షతన జరిగింది. ప్రియం వద మాట్లడారు. పట్టణంలో స్కానింగ్ సెంటర్ల మీద నిఘా ఉంచాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని రఘు డయాగ్నస్టిక్ సెంటర్ , సురక్ష హాస్పిటల్ , న్యూ లైఫ్ హాస్పిటల్ , స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. కందుకూరు ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ యం.సుగుణ కుమారి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ తులసీరామ్ ఎం పి హెచ్ ఈ ఓ షేక్ అరిపుల్లా పాల్గొన్నారు.

నేటి నుంచి 'పొలం పిలుస్తోంది'..!

కందుకూరు : నేటి నుంచి కందుకూరు సుబ్ డివిజన్ పరిధిలోని కందుకూరు, వలేటివారి పాలెం,లింగసముద్రం,గుడ్లూరు,మరియు ఉలవపాడు మండలాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ తెలిపారు. కందుకూరు, వి వి పాలెం,గుడ్లూరు వ్యవసాయాధికారులు వి రాము, ఎం.హేమంత్ భరత్ కుమార్ రవి కుమార్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు ట్రీ గార్డులు తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలలో భాగంగా నగర వ్యాప్తంగా నాటుతున్న మొక్కల సంరక్షణకు తప్పనిసరిగా ట్రీ గార్డులను వినియోగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. స్థానిక 20 వ డివిజన్ ఇందిరా నగర్, కావేరి అవెన్యూ ప్రాంతంలో మొక్కలకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రీ గార్డులను కమిషనర్ సోమవారం పరిశీలించారు.ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ చంద్రయ్య, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

26న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు : అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా స్థాయి సమావేశం రైల్వే ఫీడర్స్ రోడ్డులోని వెటర్నరీ పాలి క్లినిక్ సమావేశ మందిరంలో ఈనెల 26న జరుగుతుందని ఆ యూనియన్ నాయకులు మహీధర్‌బాబు, విజయ్‌కుమార్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎపి జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్ రావు కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు హాజరవుతారన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మోపాడు గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. పలు ఇళ్లకువెళ్లి ఈ వంద రోజుల్లో సాధించిన ప్రగతిని వివరించడంతోపాటు ప్రజావేదికలో పాల్గొని ప్రజల నుంచి ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం అర్జీలు స్వీకరించారు. నిండు మనసుతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు పట్టుదలతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టారన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఇన్‌ఛార్జి ఎంపిడి వెంకటేశ్వర్రావు, తహశీల్దార్ ఇక్బాల్, సర్పంచ్ పరిమళపాల్, నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమకుమారి, గ్రామ టిడిపి అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తన్నీరు ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ తన్నీరు శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్ ఏ. ఆనంద్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరిం చడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ , సిపిఓ ఎస్.రాజు , జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న ,జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య , డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి చందర్ పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..జిల్లా యస్. పి. జి. కష్ణ కాంత్ ఐపియస్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం పోలీసు పెరేడ్ మైదానంలో నిర్వహించారు. డిటిసి డిఎస్‌పి ఎం.గిరిధర్‌రావు అర్జీలు స్వీకరించారు. మొత్తం 152 ఫిర్యాదులు స్వీకించామన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

కార్పొరేషన్ కార్యాలయంలో..రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మంది రంలో సోమవారం నిర్వహించారు.అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు

మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :పని ప్రదేశాలల్లో మహిళా ఉద్యో గులపై చోటు చేసుకుంటున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డికె కళాశాల విశ్రాంతి ప్రిన్సిపల్ ఎ.భారతి విజ్ఞప్తి చేశారు. సోమ వారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో 'మహిళా ఉద్యోగులపై జరుగుతున్న దాడులు.. వేధింపుల నివారణకు చర్యలు' అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌భీ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఎస్‌విఎం గాయిత్రి మాట్లాడుతూ ప్రతి రంగంలో పురుషులతో సమానంగా మహిళలు పనిచేస్తున్నారని, అయితే మహిళలపై వివక్షత సమాజంలో ఎక్కువగా కొనసాగుతుందన్నారు. మహిళలు వేధింపులకు గురైన సందర్భంలో దిశాచట్టాలు, నిర్భయ చట్టాలు అమలు చేస్తామంటూ ప్రభుత్వం వాగ్దానాలు చేస్తుందే తప్ప వాటిని పక్కాగా అమలు చేయడం లేదన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలను అగౌరపరచడం తగదన్నారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ దుగ్గిరాల అన్నపూర్ణ, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌భీ ప్రసంగించారు.

మాట్లాడుతున్న నాయకులు

పొడుగునాయుడు మృతి బాధాకరం : శివరాం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : టిడిపి కార్యకర్త ఉప్పుటూరి పెద కొండయ్య అలియాస్ పొడుగు నాయుడు మరణం తమను కలిచివేసిందని కందుకూరు మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ దివి శివరాం, టిడిపి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన పొడుగునాయుడు, ఆయన మనవడు దినేష్ శనివారం రాత్రి విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మతి చెందిన విషయం విధితమే. తాత-మనవడు మతదేహాలను స్వగ్రామం అయ్య వారిపల్లెకు తీసుకొచ్చి సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. పొడుగు నాయుడు మృతి సమాచారం తెలుసుకున్న మాజీ ఎంఎల్‌ఎ దివి శివరాం, ఇంటూరి రాజేష్ అయ్య వారిపల్లెకు చేరుకున్నారు. పొడుగునాయుడు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. టిడిపి ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయిందని శివరాం, రాజేష్ తీవ్ర ఆవేదన చెందారు. అనంతరం తాత, మనవడు మతదేహాలకు కుటుంబ సభ్యులు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి కూడల భాస్కరరావు, వేమూరి రాజా,టిడిపి నాయకులు పతకమూరి వెంకట్రావు, యల్లంపల్లి సుబ్బారావు, పరిటాల భాస్కరరావు, వలేటి మధు, వలేటి నరసింహం (సొసైటీ), కాకుమాని ఆంజనేయులు, కొంకా రమేష్, వలేటి నరసింహం (కాంట్రాక్టర్) గుత్తా మహేశ్వరరావు తదితరులు ఉన్నారు.

పొడుగునాయుడు భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న ఇంటూరి రాజేష్

గిరిజనుల భూమిని డంపింగ్ యార్డుగా మార్చొద్దు

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలంలోని పంచాయతీలోని రామకష్ణా పురం గిరిజనులైన కత్తి జాలమ్మ, వీసం.సుభాషిణి,మల్లవరపు లలితమ్మ గత 30 ఏళ్లుగా రాళ్లకట్టల పొలాన్ని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే ఆ పొలానికి వెళ్లేదారికి అడ్డంగా కరేడు పంచాయతీ సిబ్బంది గత నాలుగు రోజులుగా చెత్తాచెదారం వేసి డంపింగ్ యార్డ్‌గా మార్చి వేశారు. దీంతో ఆ పొలం సాగుచేసుకునే వారు ఆ స్థలాన్ని డంపింగ్ యార్డుగా మర్చొద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం కరేడు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ శరత్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రావుతో ఈ విషయమై చర్చించారు. స్థలాన్ని డంపింగ్ యార్డుగా మార్చొద్దని సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జీవీబీ కుమార్ కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో సిపిఎం నాయకులు పొన్నం. రామలక్ష్మమ్మ,కత్తి. జాలమ్మ తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అవినీతికి కేరాఫ్ అనిల్‌కుమార్ యాదవ్

డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ధ్వజం

నెల్లూరు :నోరులేని మూగజీవాలను పెంచే వ్యాపారులకు సంబంధించిన పశువుల సంత వద్ద లంచాలు తీసుకున్న మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అవినీతి, లంచాలకు కేరాఫ్ అడ్రస్ అంటూ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నగరంలోని రూప్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి అనిల్‌కు అధికారం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న వ్యక్తి నారాయణ, వేమిరెడ్డిని ఢీకొనే దమ్ము ఉందా అంటూ పశ్నించారు. అనిల్ చేసిన పనులు ఏమిటో సొంత తల్లి ...సొంత భార్య కన్నా తనకే ఎక్కువ తెలుసన్నారు. సభ్యత ఉందని కనుక మాట్లాడలేకపోతున్నానన్నారు.జిల్లాలో వైసిపిని సర్వనాశనం చేసింది అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.టిడిపి సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు ఇంతియాజ్, గోగుల నాగరాజు, అస్మా మైనుద్దీన్, దేవరకొండ సుజాత నాయకులు నిశ్చల్ కుమార్ రెడ్డి, దేవరకొండ అశోక్, అల్లంపాటి జనార్దన్ రెడ్డి, వడ్లమూడి చంద్ర, ఊటుకూరు చంద్ర ఉన్నారు.

అదాని వరల్డ్ స్కూల్లో పేరెంట్స్ డే..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అదాని వరల్డ్ స్కూల్లో సోమవారం వైభవంగా గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుక లను ప్రారంభిచారు. ఆయన మాట్లాడుతూ తమ పాఠ శాలలో విద్యా, క్రీడల పరంగానే కాకుండా విద్యార్థులలో నైతిక విలువలు, బంధుత్వాలు తెలిపే విధంగా కూడా విద్యా బోధన జరుగుతుందన్నారు. ప్రాఠ శాల కో-ఆర్డినేటర్ ఉష, సునీత, శ్రీవాణి, మౌనిక పాఠశాల అకాడమిక్ హెడ్ రాబిన్ పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం

తోటపల్లిగూడూరు :విజయవాడ వరద బాధితులకు సెంట్రల్ ఆర్మ్ డ్ పోలీస్ అసోసియేషన్ (సిర్పిఎఫ్) ఆర్థిక సాయం అందించింది.విజయవాడ వరద బాధితు లకు తమ వంతు సాయం అందించాలని సెంట్రల్ ఆర్మ డ్ పోలీస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లాకు చెందిన నా యకులు ముందుకు వచ్చారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్. ఆనంద్ ను కలసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా సిఏపిఎఫ్ జిల్లా ప్రెసిడెంట్ నారాయణ స్వామిమాట్లాడారు.వైస్ ప్రెసిడెంట్ పి.సు రేష్, సెక్రటరీ ఏ. పాల్ తిరుపతయ్య, సుబ్బారావు, డివి రెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు మున్సిపల్ కమిషన్ కె అనూష సూచనల ప్రకారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ ద్వారా సోమవారం యాదవపాలెం, నాంచారమ్మ కాలనీ ,బండపాలెం ,ముదిరాజ్ పాలెం ఏరియాలలో మురుగు కాలవలు శుభ్రం చేయించి చెత్త పోగులను ట్రాక్టర్ ద్వారా తీయించారు. రోడ్ల పక్కన పిచ్చి మొక్కలను, గడ్డిని తీసి దోమల నివారణకు మందు స్ప్రే చేచించారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - నెల్లూరు :అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నికయింది. ఆదివారం నగరంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం అనంతరం ఈ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినారే ప్రభాకర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. జిల్లా కమిటీ గౌరవాధ్యక్షులుగా టీ చంద్రమౌళి జిల్లా అధ్యక్షులుగా వై సుధాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ కిషోర్, ప్రధాన కార్యదర్శిగా ఐ వెంకటరత్నం కోశాధికారిగా పి గోవింద నాయక్, మహిళా కార్యదర్శిగా ఐ సుకన్య జి భవాని మరో 50 మందితో నూతన కమిటీని ప్రకటించారు

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

నెల్లూరు : జిల్లాలో పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా కమిటీ కలెక్టర్ ఎ.ఆనంద్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం సునీల్ మాట్లాడారు. ఫీజు బకాయిలను విడుదల చేయాలన్నారు. కార్యదర్శి ఎస్.కె షారుక్ . జిల్లా ఉపాధ్యక్షులు పి చరణ్ ఉన్నారు.

చేపల మాఫియాపై చర్యలు తీసుకోవాలి

నెల్లూరు :కండలేరు జలాశయం పరిధిలోని దాచూరు మత్స్యకార సహకార సంఘంలో సభ్యులుగా ఉంటూ తాము కండలేరు జలాశయంలో చేపలు పట్టుకుని జీవనం సాగిస్తున్నామని, అయితే కొంత మంది మాఫియాగా ఏర్పడి తమ ఉపాధికి గండి కొడుతున్నారని విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, మహిళా అధ్యక్షులు చెంబేటి ఉష, రాష్ట్ర నాయకులు ఇండ్ల మల్లికార్జున తదితరులు పాల్గొని సమస్యను కలెక్టర్‌కు వివరించారు.

ఎనిమిది అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పురపాలక సంఘ కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాధుల, డయల్ యువర్ కమిషనరు కార్యక్రమంలో ఎనిమిది అర్జీలు విచ్చినట్లు మున్సిపల్ కమీషనరు కె.అనూష తెలిపారు.అదరూ సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.ప్రతి సోమవారం కందుకూరు పురపాలక సంఘ కార్యాలయము కమీషనర్ ఛాంబర్‌లో జరుగు ప్రజా పిర్యాధుల కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. సమస్యలును 9177700267కు తెలియజేయవచ్చన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని 16వ డివిజన్ ఆదిత్య నగర్ ప్రాంతంలో ఉన్న రిజర్వడ్ స్థలంలో నుడా ఆధ్వర్యంలో పార్కు నిర్మాణం చేపట్టి ఎస్పీబాలసుబ్రహ్మణ్యం పేరుతో దాన్ని ప్రారంభించారు. ఆర్. శ్రీనివాసులు మాట్లాడారు. ఆ పార్కు 16వ డివిజన్లో ఉన్న ప్రజలకు ఇతరులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. సోమవారం నెల్లూరు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈనెల 25వ తేదీ ఎస్పీ బాలసుబ్రమణ్యం నాలుగో వర్ధంతి సందర్భంగా పార్కులో యువ కళాకారులను ప్రోత్సహిం చేందుకు సాంస్కతి కార్యక్రమ నిర్వహించి పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. వాకర్ అసోసియేషన్ సభ్యులు ఆర్. శ్రీనివాసులు, కె.సుధాకర్, జి. శ్రీనివాసరావు, డా.బి. రాజేశ్వరరావు, డాక్టర్ ఎం.వి రమణయ్య, ఎం. శ్రీనివాస్ ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో పాటు సమీప గ్రామాల నుంచి పలువురు రోగులు వచ్చి పరీక్షలు నిర్వహించారు. సుమారు 260మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. అనంతరం మందులు అందజేశారు. ఆర్ఎంఒ డాక్టర్ ఉషాసుందరి, ఆస్పత్రి వైద్యులు రామనాథరెడ్డి, సురేష్ బాబు, బాలాజీ, ల్యాబ్ టెక్నీషియన్ సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సమాజంలో చెట్లను విరివిగా పెంచి వృక్ష సంపదను కాపాడుకోవాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కోరారు. కావలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమాన్ని నిర్వహించారు. ముసునూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి అంగన్‌వాడీ కార్యకర్తలు సూపర్‌వైజర్స్ ర్యాలీలో పాల్గొన్నారు. పోషకాహార మాసోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ సౌజన్య, ఎ సిడిపిఒ శారద మాట్లాడుతూ పోషకాహారం తీసుకుని వ్యాధులకు దూరంగా ఆరోగ్యవంతులుగా తల్లి బిడ్డలు ఎదగాలని పిలుపునిచ్చారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్లు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

నేటినుంచి 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-అనంతసాగరం : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నుంచి అమలు చేస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా వ్యవసాయ అనుబంధ శాఖల క్షేత్రస్థాయి ఉద్యోగులు రైతులకు అవసరమైన విజ్ఞానాన్ని, నైపుణ్యాలను, నూతన పద్ధతులను వారికి అర్థమయ్యే విధంగా గ్రామ పొలాలలోనే తెలియజేస్తుందని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ, ఇతర వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రతీ మంగళ, బుధవారాలలో ఉదయం ఒక గ్రామం మధ్యాహ్నం మరో గ్రామంలో సందర్శించి రైతు సోదరులకు అవసరమైన సలహాలు సూచనలు అందజేస్తారన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు మంగళవారం నుంచి 'పొలం పిలుస్తోంది' అనే వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రతి మంగళ, బుధ వారాల్లో వ్యవసాయశాఖ, అనుబంధ శాఖలతో ఆధునిక వ్యవసాయం వైపు మళ్లించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.

'జెబి'లో సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-కావలి : సెప్టెంబర్ 23, 24, 25 తేదీలలో డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల వికసిత్వ సాంస్కృతిక పోటీలను ఈనాడు గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత రామోజీరావు కళాప్రాంగణంలో జరుపుతున్నారు. ఈ పోటీలు జెబి కళాశాల ఎ.ఎం.హాల్లో జరుపుతున్నారు. సాంస్కృతిక పోటీల ప్రాంగణంలో కావలి టిడిపి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, టిడిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు శ్రీదేవి చౌదరిలు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ డాక్టర్ అబ్దుల్ రవూఫ్, డైరెక్టర్ కొనం తారారెడ్డి, ఆర్గనైజర్ జ్యోతిశ్రీ, పిడి ప్రసాద్ రెడ్డి, ఆర్.మాల్యాద్రి ఆధ్వర్యంలో జరుపుతున్నారు. న్యాయ నిర్ణేతలుగా సూరిశెట్టి రామచంద్రరావు, అరుణ, పి.నారాయణ, నల్లూరు లక్ష్మి ప్రశాంతి వ్యవహరించారు. లెక్చరర్లు బి.ఉమామహేశ్వరి, సిహెచ్ ప్రత్యూష, ఎ.ఎం.శిరీష, పి.నారాయణ, చేవూరు మణికంఠ, అమరావతి, నల్లూరు రామకృష్ణ పాల్గొన్నారు.

మోటార్ కేబుల్ వైర్లు చోరీ

మాట్లాడుతున్న బాధితుడు

ప్రజాశక్తి-జలదంకి : వ్యవసాయానికి సంబంధించిన తమ పొలంలో ఏర్పాటు చేసుకున్న నీటి మోటార్లను, కేబుల్ వైర్లు, పైపులు చోరీకి గురైనట్లు బాధిత రైతు హనుమకొండపాలెంకు చెందిన శేఖర్ సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని దుండగులు మోటారు చుట్టూ ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను శనివారం రాత్రి పగలగొట్టి మోటార్‌తో పాటు కేబుల్ వైర్లను, పైపులను తీసుకెళ్లారని జలదంకి ఎస్ఐ లతీఫున్నీసాకు ఫిర్యాదు చేశారు. అలాగే సమీపంలోని ఇతర రైతుల మోటార్ కేబుల్ వైర్లు కూడా చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా తమ పొలంలో పంటలు పండించుకోవాలంటే ఈ దుండగుల వల్ల తమకు చాలా భయాందోళనగా ఉందని ఎస్ఐకు తమగోడును విన్నవించారు. ఆ రైతుల గోడును విన్న ఎస్ఐ వెంటనే స్పందించి ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుంటామన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం

ప్రజాశక్తి-కావలి : సోమవారం ఉదయం 10 గంటలకు కావలి డిప్యూటీ డిఇఒ రఘురామయ్య ఆధ్వర్యంలో ఎంఇఒలు గోవిందయ్య, చెంచు సుబ్బయ్య సారథ్యంలో సోమవారం కావలి నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్ సంబంధిత సన్నాహక సమావేశం నిర్వహించారు. జెడ్‌పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయుని ఎబి నిరీక్ష సమక్షంలో కావలి నియోజకవర్గం ఎస్జిఎఫ్ సెలక్షన్ 24, 25 తేదీల్లో జరుగుతుందని, కనుక అదే తేదీలలో నిర్వహించే సెలక్షన్లకు బుధవారం సన్నాహక కార్యక్రమాలు కొనసాగించాలని ఈ మీటింగ్ నిర్వహించారు. కావలి నియోజకవర్గం నుండి 31 పాఠశాలల నుండి అందరూ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని, సూచనలు ఇచ్చారు.

మంత్రి 'ఆనం'కు ఆహ్వానం

ప్రజాశక్తి-అనంతసాగరం : హజరత్ సయ్యద్‌షామహబూబ్ బాబా వారి 14వ గంధమహోత్సవ కార్యక్రమానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని ఆస్థాన ఎ మష్ కూరియా అనంతసాగరం మషకూర్ బాబా దర్గా పీఠాధిపతులు శ్రీ హజరత్ సయ్యద్ షా పాని సాహెబ్ ఖిబ్లా, హజ్రత్ సయ్యద్ షా మజీద్ అలిషా ఖాదరి సాహెబ్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. మోరిన, గౌస్ అలిషా ఠాకూరయ్య ఖాద్రి, సుబానిమషకూరి, జహన్ షబ్బీర్, బషీర్‌మషకూరి, ఆస్థాన ఎ మష్ కూరియా శిష్య బృందం పాల్గొన్నారు.

జర్నలిస్టుకు సన్మానం



ప్రజాశక్తి-అనంతసాగరం : సోమశిల క్రీస్తు సంఘం చర్చిలో సోమవారం పాస్టర్ ఓ.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎ.సి.కృష్ణకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కృష్ణ 25 సంవత్సరాలుగా పైగా పాత్రికేయ వృత్తిలో చేసిన సేవలను గుర్తించి సెప్టెంబర్ 14న బెంగళూరులో సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా చైర్మన్ శివాజీరావు చేతుల మీదుగా భారత సేవా రత్న పురస్కారం అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ-2 కోటిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అనంతసాగరం ఉన్నత పాఠశాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బట్టేటి లక్ష్మి ప్రసన్న హాజరయ్యారు. అనంతరం క్రైస్తవ సేవకులు నవీన్ కుమార్, డాక్టర్ సి.ఎస్.మూర్తి, క్రీస్తు సంఘం సభ్యులు పవన్, సోమశిల రిపోర్టర్లు చక్రధర్, రమేష్, ఐ.శ్రీనివాసులు, కోడి నాగేశ్వర, సోమశిల ప్రాజెక్టు టిడిపి నాయకులు జంజం నారాయణ, సోమశిల ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ రెహమాన్, రసూల్, పూలమాలలవేసి ఘనంగా సన్మానించారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కావలి : తిరుమలలో జరిగిన ఘటనకు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త కోసం 11 రోజులు దీక్ష సంకల్పమూనం కావలి జనసైనికులు, వీర మహిళలు, మద్దతుగా కావలిలోని కలేరి మిట్టలో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం పూజలు చేశారు. జనసేన జిల్లా కార్యదర్శి గుంపాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టౌను ఉపాధ్యక్షులు గాదిరాజెట్టి రవి, టౌన్ ఉపాధ్యక్షులు నాగార్జున, సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పాలడుగు వెంకటేశ్వర్లు, వీర మహిళలు జ్యోతి, భవాని, భాస్కరరావు, బాబురావు, కళ్యాణ్, సందీప్, లక్ష్మీనారాయణ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో జనసేన నాయకుడు మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీకి చెందిన జనసేన నేత ఎల్లి రాజులు సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనను మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గంగపట్నం సురేష్, ఉపాధ్యక్షులు గండేలు కార్తీక్, కార్యదర్శి అమీర్ ఇట్టి కాలీజు, రాజులు, శ్రీను, మధు, జనసేన కార్యకర్తలు, నాయకులు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు గంజి ఆయన, చిన్ని, బిట్రగుంట అభివృద్ధి కమిటీ నాయకులు నూరుద్దీన్, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : 36వ డివిజన్లో సిపిఎం జెండాను సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండా ప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం నాయకులు మహేశ్ మున్సిపల్ స్కూల్ ప్రాంగణంలో ఎండి గయాజ్ గారి అధ్యక్షతన జరిగిన..నందిపాటి మాట్లాడుతూ, పేదలకు సమస్యలపై పోరాడాలని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తొలగించిన
ఆశావర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-కలిగిరి

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

మండలంలోని రావులకొల్లు గ్రామంలో ఆశా వర్కర్‌గా పని చేస్తున్న దళిత మహిళ పందిటి విజయమ్మను అక్రమంగా విధుల నుంచి తొలగించడానికి నిరసిస్తూ స్థానిక పిహెచ్‌సి నుంచి ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుంచి ఎటువంటి ఆరోపణలు లేకుండా పని చేస్తున్న ఆశావర్కర్ విజయమ్మను అక్రమంగా తొలగించడం దుర్మార్గమన్నారు. మూడు నెలల నుంచి అధికారులు, ఎంఎల్ఎ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లిన పరిష్కారం కాలేదన్నారు. రావులకొల్లు సర్పంచి కావాలనే కక్షగట్టి దళిత మహిళను ఈ రకంగా వేధించడం దుర్మార్గమన్నారు. ఎంఎల్ఎ ఈ విషయంలో జోక్యం చేసుకొని అక్రమంగా తొలగించిన ఆశ వర్కర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు కూడా ఆ గ్రామ సర్పంచి చెప్పిందే వినకుండా, గ్రామంలో ఎటువంటి ఎంక్వైరీ చేయకుండా, కేవలం రావులకొల్లు సర్పంచి ఆమెను తొలగించమని చెప్పారు కాబట్టి తొలగించామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ సమస్యను ఇప్పటికైనా బెషజాలకు పోకుండా దళిత మహిళను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక గ్రామ సర్పంచి వలన రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే రకంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ఈయన చేసే పనులు వలన రాష్ట్ర ప్రభుత్వానికే మచ్చ కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉండేటువంటి కూటమి ప్రభుత్వం చిరుద్యోగులను తొలగించమన్నారు. ఎటువంటి రాజకీయ వేధింపులకు పాల్పడమని స్వయానా ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రులే చెబుతుంటే, గ్రామాలలో ఉండే నాయకులు ఈ రకంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. మండలంలో ఏ పంచాయతీలో ఏ సర్పంచి కూడా ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం లేదన్నారు. ఒక్క రావులకొల్లు సర్పంచి మాత్రమే తనకు డబ్బు ఉందని, అధికారం ఉందని, తాను ఏమైనా చేస్తాను అనేటువంటి ధోరణితో వ్యవహరించడం మంచిది కాదన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గత మూడు రోజుల నుంచి ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య, దుత్తలూరు సిఐటియు నాయకులు మల్లికార్జున, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ కృష్ణ మాదిగ, పందిటి అంబేద్కర్ మాదిగ, మందా సుజాత, సింహాద్రి, వెంగళరావు, సింహాద్రి, గోచిపాతల ఆనందరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు పి.అరుణ, డి. మేరీ, గౌసియా, అంజమ్మ, సుభాషిణి, భార్గవి, కె మంజుల, ఖాదర్ బాషా, నాగరాజు పాల్గొన్నారు.

పేద కుటుంబం.. పెద్ద కష్టం..

- ప్రాణం మీదకు తెచ్చిన చిరుజల్లు
- అయోమయంలో కుటుంబం
- దాతల కోసం ఎదురుచూపులు

చికిత్స పొందుతన్న బాధితుడు

ప్రజాశక్తి-ఉదయగిరి : రెక్కాడితే గానీ డొక్కాడని అత్యంత పేద కుటుంబం. రాత్రి పగలు కడుపు కాల్చుకుని నిద్ర మేలుకొని ఆటో నడుపుకుంటేనే భార్యా పిల్లలకు పట్టెడు అన్నం దొరుకుతుంది. ఇలాంటి నిరుపేద ఓంకారం శ్రీనివాసరాజుకు పెద్ద కష్టం వచ్చి పడింది. ఆ కుటుంబం అయోమయంలో పడింది. సహాయార్థం దాతల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు.

ఎప్పటిలాగే పగలంతా ఆటో నడిపి ఇంటికి వెళ్లి భార్య బిడ్డలను చూసుకుని అంత అన్నం తిని రాత్రిపూట ఏమైనా డ్యూటీలు ఉంటాయేమో అన్న ఆశతో మండల కేంద్రమైన సీతారామపురం నుంచి తనసొంత గ్రామమైన ఉదయ గిరికి వెళ్లాడు. ఇంటి దగ్గరికి అడుగు పెట్టే క్రమంలో అంతకుముందే కురిసిన తేలికపాటి జల్లుకు బురదమయమైన దారి అతని పాలిట శాపంగా మారింది. రోడ్డుపై జారిపడి తలకు బలమైన గాయం తగలటంతో వెంటనే ఉదయగిరి ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు నెల్లూరుకు తరలించాలని సలహా ఇవ్వడంతో నెల్లూరులోని ఒక ప్రయివేటు వైద్య శాలకు తరలించారు. పసిబిడ్డలు, లోక జ్ఞానం తెలియని భార్య వికలాంగురాలైన తల్లి చేతిలో పైసా లేని వైనం.. అక్కడ ఉన్న సంబంధం లేని వారికి కూడా కంటతడి పెట్టేలా చేసింది. ప్రస్తుతం ప్రాణాలు కాపాడే దాతల కోసం ఆ పసిబిడ్డలు ఎదురు చూస్తున్నారు. దాతలెవరైనా 7794990603 ఈ ఫోన్‌పే నెంబర్‌కు సాయం అందించగలరని కోరుతున్నారు.

గురజాడ అప్పారావు జయంతి

ప్రజాశక్తి-మర్రిపాడు : అభ్యుదయ కవి గురజాడ అప్పారావు 162వ జయంతిని సోమవారం మండల కేంద్రంలో ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు భాషకు వెలుగులు దిద్దుతూ గురజాడ రచనలు సమాజాన్ని చైతన్య పరిచాయన్నారు. ఆయన రచనల్లో కన్యాశుల్కం నాటకం ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను నాటకాల ద్వారా ప్రదర్శించారన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక అందించాలని ధర్నా

ప్రజాశక్తి-కోవూరు : ఉచిత ఇసుక అందించాలని భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక బజార్ సెంటర్ నుంచి తహశీల్దార్ ఆఫీస్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు చాంద్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఉచిత ఇసుక అందక భవన నిర్మాణ కార్మికులు పనులేకుండా నానా అవస్థలు పడుతున్నారన్నారు. కోట్ల రూపాయలు సంక్షేమ బోర్డులో మూలుగుతున్నప్పటికీ సంక్షేమ పథకాలను కార్మికులకు రకం నుండి రావాల్సిన బెనిఫిట్ ప్రభుత్వం అందించడం లేదన్నారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికులను సంక్షేమ బోర్డులోకి కొనసాగించి పెన్షన్ 6వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామ సచివాలయంలోని కార్మికుల డేటాను అప్లోడ్ చేసే విధానం వెబ్సైట్ రూపొందించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఇన్‌ఛార్జికి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరంజీవి, హరి, అఫ్రోజ్, సురేష్, బాబు, జయరామిరెడ్డి, కుమార్, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

సీతారాం ఏచూరికి నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఇస్కపల్లిలో ఐద్వా సంఘం మండల నాయకులు గౌరవరం శామలమ్మ ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాలకు, కార్మిక, కర్షక వర్గాలకు, రైతు సంఘాలకు, పీడిత ప్రజలకు వెన్నుముక, భూస్వాములకు, వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపించే వ్యక్తి అన్నారు. అటువంటి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయనకు గ్రామగ్రామాన ప్రజలు నివాళులు అర్పిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం నాయకురాలు రత్నకుమారి, మండల ఐద్వా సంఘం సభ్యులు కాశింబీ, గ్రామస్తులు గురమ్మ, లక్ష్మీదేవి, జ్యోతి, సౌభాగ్యమ్మ, సులోచన, సుబ్బమ్మ, పెంచలమ్మ, అంకమ్మ, పేరమ్మ, ధనమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక సంఘంలో సోమవారం "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమంలో భాగంగా శానిటైజేషన్ వర్కర్స్, వారి కుటుంబ సభ్యులందరికీ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం కావలి ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ సంపత్ సంయుక్తంగా ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, హాస్పిటల్ ఎమ్‌డి హాస్పిటల్ సలహా సంఘం డైరెక్టర్ డాక్టర్ బెజవాడ రవికుమార్, పోల్చా సాయి విరల్, ఏటూరు శివ, డాక్టర్లు పాల్గొన్నారు.

ఎంపిడిఒ బదిలీ

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ సోమవారం ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. ఏడాది క్రితమే ఆమె ఇక్కడ బాధ్యతలు చేపట్టి అధికారులతో సిబ్బందితో ఫిర్యాదుదారులలో మంచిపేరు తెచ్చుకున్నారు. ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో డిటిగా షాజియా, ఆర్ఐ సురేంద్ర సీనియర్ అసిస్టెంట్‌గా శ్రీనివాసులు, విఆర్ఒలుగా హజరత్తయ్య, వెంకటేష్‌లను నియమించారు. అదే కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ సంధాని, విఆర్ఒలు వెంకట్, జాఫర్‌లను బదిలీ చేశారు.

ప్రజలు మెచ్చేలా 100 రోజుల పాలన

- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో అధికారం చేపట్టిన ప్రజా కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన ప్రజలు మెచ్చేలా సాగిందని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణం 22వ వార్డు పేరారెడ్డిపల్లిలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి 100రోజుల ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి గడపలోనూ ఇది మంచి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అంటూ మంత్రితో ఆయా కుటుంబ సభ్యులు మమేకమయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పరిపాలనపై పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలను, స్టిక్కర్లను మంత్రితో కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఆనం మాట్లాడారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే తాము చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ముందుకొచ్చిన ఏకైక ప్రభుత్వం దేశంలోనే టిడిపి ప్రభుత్వం మాత్రమేనని మంత్రి అన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్‌లోని అన్ని వాగ్దానాలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు.ఆర్‌డిఒ మధులత, కమిషనర్ గంగా ప్రసాద్, నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎన్‌డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాసులు, నాయకులు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు కేత విజయభాస్కర్‌రెడ్డి, సుంకర పెంచలయ్య చౌదరి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, జనసేన నియోజక వర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని గుడినరవ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి సిబ్బంది స్థానిక నాయకులతో గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ స్టిక్కర్లను అంటించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక గుడినరవ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల ఆంగ్ల విషయ సామర్థ్యాలను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సుధాకర్, చంద్రశేఖర్, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని అన్నవరం గ్రామపంచాయతీ సచివాలయంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్‌డిఎ కూటమి నాయకులందరికీ పాలాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వం తీసుకున్న అనేక మంచి సంక్షేమ కార్యక్రమాల గురించి అందరికీ వివరించారు. అనంతరం ఎంపిటిసి మాధవరెడ్డి, టిడిపి నాయకులు రామ కృష్ణారెడ్డి మాట్లాడారు. మాజీ ఉప సర్పంచ్ ముచ్చాల మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తనయుడు పూనూరు కృష్ణారెడ్డి, దేవరపల్లి ఆదిరెడ్డి, మారెళ్ళ కోటారెడ్డి, ఆలూరు లోకేష్ కుమార్ రెడ్డి, నీలం మాల్యాద్రి, వేల్పుల మధు, వట్టికాల మాల్యాద్రి, ప్రవీణ్, గోచిపాతల కృష్ణయ్య, రామా రావు, మందా రమణయ్య, ఎస్‌కె నాగూర్, ఎస్.కె.రసూల్, మటన్ మీరా ఖాన్, కాసిం పీరా ముస్తఫా, కాటంరెడ్డి మాల్యాద్రి రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని అన్నారెడ్డిపాలెం గ్రామం సర్పంచి బండ్ల కవిత ఆధ్వర్యంలో సోమవారం వార్డు మెంబర్లు సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఒకటి నుంచి 9వ పంచాయతీ వార్డుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజిత, టిడిపి నాయకులు బండ్ల సురేష్ సురగని గోపి, ఉప్పాల శివకుమార్, మడపర్తి చరణ్, మడపత్తి మోహన్, జాన శ్యాము, పెదమాల సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని మినగల్లు గ్రామంలో రాపూరు జనార్ధన్‌రెడ్డి, సోమశిల ప్రాజెక్టు ఏరియాలో బూత్ లెవెల్ ఏజెంట్ పోకల శ్రీనివాసులురెడ్డి, అనంతసాగరం ముస్లిం కాలనీలో టిడిపి నాయకులు కాశీం భాషా, బొమ్మవరం, గోగుపల్లిలో జనసేన మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాయల్, అనంతసాగరం ఎస్‌సికాలనీలో ఎస్‌సి సెల్ నాయకులు బొర్రా బాబు, బూత్ లెవల్ ఏజెంట్ అన్నకర్ల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతసాగరం టిడిపి మైనార్టీ నాయకులు సుభాని, యూనస్, సుఫియాన్, హుస్సేన్, ఊటుకూరు మాధవ్, పెనగలూరి పృధ్వీ, చీలపోగు బాబు, సోమశిల తెలుగు తమ్ముళ్లు గుండు మధు, గోగులపల్లి నాయకులు తోట పరమేశ్వరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : పట్టణంలో సోమవారం ఎన్‌డిఎ కూటమి నేతలు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచనలు మేరకు ప్రతి గడపకూ తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి గురించి కోవూరు పట్టణ పరిధిలోని దొమ్మరపాలెం, సాయి బాబా మందిరం వీధుల్లో స్థానిక ప్రజలకు 135వ బూత్ ఇన్‌ఛార్జ్ నాటక రాణి వెంకట్ వివరించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు.

వరికుంటపాడులో..

ప్రజాశక్తి-వరికుంటపాడు : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి ఎస్‌సిసెల్ మండల ప్రధాన కార్యదర్శి కొనిగిపోగు వెంగయ్య అన్నారు. సోమవారం మండలంలోని కొండాయపాలెం ఎస్‌సి కాలనీలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులకుప్పగా మార్చిన ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజుల్లో గాడిన పెట్టిందని తెలిపారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగి అంజి, టిడిపి నాయకులు చికామని, తదితరులు పాల్గొన్నారు

నిబంధనలను తుంగలో తొక్కారు..


మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రతను కాపాడడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆత్మకూరు పట్టణం తూర్పువీధిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలఘునాథస్వామి ఆలయ సంప్రోక్షణ పూజా కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదు రోజులుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతిన్నదని వాస్తవమని, దానికి కారణం గత ప్రభుత్వ పాలకులే అన్నారు. తిరుమలలో 2022 నుంచి టెండరు నిబంధనలు మార్చి నిబంధనలను తుంగలో తొక్కి గత ప్రభుత్వ పాలకులు ఇష్టానుసారంగా వ్యవహరించారని మండిపడ్డారు. మూడేళ్ల అనుభవం ఉన్న కంపెనీలకు టెండర్లు ఇవ్వాల్సి ఉన్నా ఆ నిబంధన పక్కనపెట్టి ఏడాదిలోపు ఉన్న కంపెనీలకు టెండర్లు ఇచ్చారన్నారు. లడ్డు తయారీలో వాడే నెయ్యిలో వివిధ జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్ రిపోర్టు వచ్చాయని మంత్రి తెలిపారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించినట్లు, త్వరలోనే నివేదికలు సిఎంకు అందిస్తామన్నారు. కిలో రూ.550 ఉన్న ఆవు నెయ్యిని రూ.300కు ఇస్తామంటే నాణ్యత ప్రమాణాలను చూడ కుండానే ప్రసాదంలో వినియోగించారన్నారు. తిరుమలలో జరిగిన ఘటనా విముక్తి అన్ని ఆలయాల్లో మహా సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.50వేలు వితరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : విజయవాడ వరద బాధితులకు తమ వంతు సాయం అందించాలని బుచ్చిరెడ్డి పాలెంలోని రెయిన్‌బో హై స్కూల్ విద్యార్థులు రూ.50 వేలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం రెయిన్‌బో హైస్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబుతో కలిసి వారు విరాళానికి సంబంధించిన చెక్కును ఎంఇఒ దిలీప్‌కుమార్‌కు అందజేశారు. చిన్నారులైనప్పటికీ గొప్ప మనసు చాటుకున్నందుకు వారిని ఎంఇఒ అభినందించారు. విరాళాలు అందించిన విద్యార్థులలో బి.అక్షిజ్ రెడ్డి, రక్షిత, హరిత, హర్షవర్ధన్, జాయ్, శ్రీహిత, అఖిల్, మోక్షిత, కే మోక్షిత తదితరులున్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న ఐద్వా నాయకులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

ఇటీవల కలకత్తాలోని ప్రముఖ హాస్పిటల్ ఇటీవల మహిళా డాక్టర్‌పై జరిగిన హత్యకు సంబంధించిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా నాయకుల డిమాండ్ చేశారు. ఆ ఘటనకు నిరసనగా మండలంలోని ఇస్కపల్లిలో సోమవారం ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో మానవ హారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి గౌరవరం శామలమ్మ పాల్గొని మాట్లాడుతూ మహిళా డాక్టర్‌పై మానభంగం చేసి హత్య చేసిన మృగాలను వెంటనే ఉరి తీయాలని ఆమె డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రంలో నిత్యం ఏదోకచోట ఇటువంటి దుశ్చర్యలు జరుగుతూనే ఉన్నాయని వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆమె ఆరోపించారు. ఇతర దేశాలలో ఇటువంటి దుర్మార్గాలలకు పాల్పడిన వ్యక్తులపై అక్కడి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయన్నారు. మహిళలపై దాడులకు పాల్పడుతున్న మానవ మృగాలను ఉరితీయాలన్నారు. కార్యక్రమంలో మండల ఐద్వా సంఘం సభ్యులు కాసింబి, ఇస్కపల్లి గ్రామశాఖ కార్యదర్శి బత్తల రత్నకుమారి, గురవమ్మ, అంకమ్మ, లక్ష్మీదేవి, వెంకట సుబ్బమ్మ, సులోచన, సుబ్బమ్మ, ఓర్సు సుబ్బమ్మ, పెంచలమ్మ, లక్ష్మమ్మ, సౌభాగ్యమ్మ, అచ్చమ్మ, పేరమ్మ, దనమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

వంట పాత్రలు అందజేత

వంట పాత్రలు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణకు పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో సోమవారం రూ.41వేల విలువైన వంట పాత్రలను అందజేశారు. గతంలో పాఠశాలలో భోజన పథకం నిర్వహించే ఏజెన్సీ వారు మానుకోవడంతో ఇద్దరు మహిళలు మధ్యాహ్న భోజనం పథకం నిర్వహించేలా ఏర్పాటు చేశారు. అయితే వారికి వంట పాత్రలో అందుబాటులో లేకపోవడంతో పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మధుసూదన్ శాస్త్రి పూర్వ విద్యార్థులు (1989-95) రూ.41వేల విలువైన వంటపాత్రలు అందజేయడంతో ఆత్మకూరు ఉప విద్యాశాఖ అధికారి వై.గోపాల్ చేతుల మీదగా ఏజెన్సీ నిర్వాహకులకు అందజేశారు. పూర్వ విద్యార్థులు పి.చాణుక్య, శ్రావణ్, సాయిప్రసాద్, శ్రీమాన్, కృపాకర్, రాజేష్, చల్లా శ్రీనివాస్, వెంకటేష్, ఫణీంద్ర, హరిబాబులను డిప్యూటీ డిఇఒ హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం అనంతలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోగోలు పంచాయతీలో 'ప్రజావేదిక'

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో సోమవారం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగత పలికారు. బోగోలు మండలంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా సిపిడబ్ల్యూఎస్ స్కీం ద్వారా తాగునీటిని అందిస్తామన్నారు. మండలంలో రైతులకు అవసరమైన సాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని, బోగోలు బజార్ కూడాల్లో ఉన్నచిరు వ్యాపారులకు ఇబ్బంది లేకుండా రైల్వే పై ఓవర్ వంతెన ఏర్పాటుకు కృషి చేస్తున్నానని తెలిపారు. రెండు కోట్ల 20 లక్షల రూపాయలతో కొండపెట్టకుండా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ప్రాకార నిర్మాణనికి నిధులు మంజూరైనట్లు వెల్లడించారు.

కావలి నియోజక ప్రాంతాన్ని పారిశ్రామికంగానూ అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ సోమశిల డైరెక్టర్ కండ్లకుంట మధుబాబు నాయుడు, చిలకపాటి వెంకటేశ్వర్లు ఎల్.సుదీర్ బాబు, ఎంపిడిఒ వెంకట సుబ్బారావు, సర్పంచ్ అనిత, రాయి విజయ్‌యాదవ్, ప్రభాకర్, సంజయ్, టిడిపి నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కొండాపురం

కలిగిరి మండలం నుండి కొండాపురం మీదుగా వలేటివారిపాలెం వరకు రూ.30 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఆర్‌అండ్‌బి డబుల్ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులతో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో నెలకొన్న వసతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి హాస్టల్లో వసతులను అడిగారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైతే ప్రభుత్వం నుండి నిధులను తెప్పించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కొండాపురంలో పర్యటించారు. బిసి కాలనీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ వంద రోజులు కాలంలో ప్రభుత్వం ఎన్నో మంచి పనులను చేసిందన్నారు. వైసిపి నాయకులు కూడా అభివృద్ధి పనులకు సహకరించాలని, ఎన్నికలు అయిపోయాయని, అందరూ కలిసి పని చేస్తే ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ఖంభం విజయరామరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్, మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం, మాజీ జెడ్‌పిటిసి మహేశ్వరరావు, గంట లక్ష్మీనరసింహం, బోట్లగుంట హరిబాబు, చెరుకూరి వెంకటాద్రి, యరవా కృష్ణయ్య, పోల్నేని చంద్రబాబు నాయుడు, కుంకు మోహన్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఇ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్



ఆత్మకూరు డివిజన్ ఎపిఎస్‌పి డిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఐ.శ్రీనివాసులు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అంతరాయం లేకుండా విద్యుత్‌ను ఇవ్వడానికి తన వంతు కృషిని చేస్తానని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి విద్యుత్ సంబంధిత సమస్యలు ఉన్నా తన ఫోన్ నెంబరు 9440817594కు తెలియజేయాలన్నారు.